గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 22-04-2022

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-04-22 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2022-04-23 | 2022-04-24 | 2022-04-25 | 2022-04-26 | 2022-04-27 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0 | 0 | 4 | 0 | 0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 38.0 | 38.5 | 38.9 | 39.0 | 38.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.0 | 20.9 | 21.6 | 21.3 | 20.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 78 | 79 | 76 | 74 | 84 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 27 | 22 | 21 | 21 | 20 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 14.0 | 11.6 | 13.2 | 14.3 | 14.5 |
| గాలి దిశ (డిగ్రీ) | 146 | 146 | 120 | 154 | 154 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 5 | 7 | 4 | 2 | 0 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 39-40 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 25-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

రబీ వేరుశనగ కోత చేపట్టుతున్న రైతులు విత్తనం కొరకు వాడు కాయలను వేసవిలో నేరుగా మధ్యాహ్నం వరకు నీడలో ఆరబెట్టి కాయలో తేమ శాతం 9% వరకు ఉండేలా చూడాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున రైతులు కోళ్లు, మేకలు, గొర్రెలు మరియు పశువులకు దగ్గర దగ్గరగా త్రాగు నీరు అందించాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • వేసవి వేరుశనగగా ఏప్రిల్ మాసంలో వేరుశనగ విత్తుకొనే రైతులు పంటలో రసం పీల్చు పురుగులు మరియు మొదలు కుళ్ళు శిలీంద్రం తెగులు ఆశించకుండా విత్తన శుద్ధి తప్పకుండా చెయాలి. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ @ 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి చొప్పున కలిపి అరగంట నీడలో ఆరబెట్టి, తరువాత విత్తనానికి టెబుకొనజోల్ 1 గ్రా. (లేదా) మాంకొజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున విత్తుకోవాలి. |
| వరి | • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వరిలో కాండం కుళ్ళు ఆశించే అవకాశం వుంది. నివారణకు టిల్ట్ @ 1 మి.లీ./లీ. (లేక) టెబుకోనజోల్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| పశుగ్రాసం మేజ్ | • నీటి వసతి గల భూముల్లో జొన్న, మొక్కజొన్న మరియు సజ్జ రకాల పసుగ్రాసాన్ని పెంచుకోవచ్చు మరియు 45-50 రోజుల తర్వాత పచ్చిగడ్డి కోసుకోవచ్చు. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున మిరప పంటలో తామర పురుగులు మరియు తెల్ల నల్లి ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. తామర పురుగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. (లేదా) స్పైనోసాడ్ 0.25 మి.లీ (లేదా) డైమీథోయేట్ 2 మి.లీ. / లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. తెల్లనల్లి నివారణగా డైకోఫాల్ 5 మి.లీ. (లేక) ఒమైట్ 1 మి.లీ./లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## పశువులు ప్రత్యేక సలహా:

| పశువులు | పశువులు ప్రత్యేక సలహా |
|---|---|
| కా | • ప్రస్తుతం ఏప్రిల్ మాసంలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున అన్ని వయసుల పశువులు ఉష్ణ తాపానికి గురి కాకుండా ఎండ తీవ్రత లేకుండా అనుకూలంగా పశువుల కొట్టాలలో వసతి కల్పించాలి. • గాలి, వెలుతురు ప్రసరించేలా పాకలో చల్లని వాతావరణం ఉండేలా పాకల ఇరువైపుల గోనె పట్టలను వేలాడదీసి నీటితో తడపాలి. • తాగుటకు శుభ్రమైన చల్లని తాగునీటిని,గంజి, జావ వంటి సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని అందించాలి. ఎండు మేతలను యూరియా ద్రావణంలో శుపోషకం చేసి మేతగా అందించాలి. • మినరల్ మిక్చర్, ఉప్పు, కలిపిన ద్రావణం ఇవ్వడం, సమీకృత దాణా అందించడం, మేతలో పోషక విలువలు తగు పాళ్లలో ఉండేలా చూసి దాణాలో పొటాషియం మరియు సోడియం మోతాదును పెంచాలి. |